GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 30-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# చేతికందిన పంట
# దేజారిపోయే



- ఎడతెరిపిలేని వర్షంతో నీట మునిగిన పంటలు
- వందల ఎకరాల్లో నీట మునిగిన వరి, మొక్కజొన్న, పత్తి
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నల వేడుకోలు



2లో

## భద్రాచలం ఏజెన్సీపై మొంథా తుఫాను తీవ్ర ప్రభావం

- భద్రాచలం-రాజమండ్రి ఘాట్రోడ్డు మూసివేత
- తీవ్రంగా నష్టపోతున్న వరి, పత్తి రైతులు
- ఎడతెరిపిలేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం
- జాతీయ రహదారిపై జారిపడిన బొలోరా వాహనం



2లో

## వరుసగా కురుస్తున్న వానలకు ఘనపూర్ చెరువు కట్ట గండి తెగిపోయే ప్రమాదం ఉంది

ఘనపూర్ పెద్ద చెరువు కట్ట మరమ్మతులు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం

పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనాపూర్ రాఘవేందర్ గౌడ్



## చేతికందిన పంట.. చేజారిపోయే

**ఇల్లందు, (క్రైమ్ మిర్రర్):** వరుణుడి ఉగ్రరూపంతో రైతన్న ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు నీటమునిగాయి. చేతికొచ్చిన మొక్కజొన్న, వరి, పత్తి పంటలు నీళ్లలో తేలియాడుతున్నాయి.. తుఫాను ప్రభావంతో రైతన్న శ్రమ వృధాగా మారడంతో పాటు రుణాలు తెచ్చి పెట్టిన పెట్టుబడులు సైతం వరదల్లో పంట రూపంలో కొట్టుకుపోయాయి.. ఈ ఏడాది ఆది నుంచి వరుణదేవుడు రైతుల పాలిట శాపంగా మారటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. చేతికొచ్చిన మొక్కజొన్న పంట కళ్ళల్లో రహదారులపై ఆరబోసుకున్న తరుణంలో తుఫాన్ ప్రభావంతో వరదల్లో కొట్టుకుపోయి నీటి తేలుతుంది. వందల క్వింటాళ్ల మొక్కజొన్న కళ్ళముందే నీళ్ల పాలు అవ్వడంతో రైతులు గుండెలు బాదుకుంటున్నారు. ఇక చేతి కొచ్చిన వరి వర్షం ఈదురు గాలులతో నేలమ్మ తల్లిని ముద్దాడుతుంది. మరికొన్ని ప్రాంతాల్లో నీళ్లలో మునిగిపోయింది. పత్తి పంటలు వర్షంతో తీవ్రంగా దెబ్బతినడంతో ప్రకృతిని నేలమ్మ తల్లిని నమ్ముకున్న రైతన్నకు చివరకు వరుణదేవుడు కంటతడి పెట్టించాడని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వర్షాభావంతో చెమటోడ్చి న రైతన్నకు ఈ ఏడాది నిరాశే ఎదురైందని చెప్పొచ్చు. తుఫాన్ ప్రభావంతో మరో రెండు రోజులపాటు వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన తమకు ప్రభుత్వం ఆదుకోవాలని లేనిపక్షంలో ఆత్మహత్యలే శరణ్యమని పలువురు రైతులు రోదిస్తూ ప్రభుత్వాన్ని వ్యవసాయ అధికారులను చేతులెత్తి మొక్కుతున్నారు.

## భద్రాచలం ఏజెన్సీపై మొంథా తుఫాను తీవ్ర ప్రభావం

**భద్రాచలం, (క్రైమ్ మిర్రర్):** భద్రాచలం ఏజెన్సీపై మొంథా తుఫాను తన ప్రతాపాన్ని చూపుతోంది. రెండు రోజులుగా జల్లులతో కూడిన వర్షం పడగా బుధవారం భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం అంతా అస్తవ్యస్తంగా తయారైంది. ముఖ్యంగా భద్రాచలం- రాజమండ్రి ఘాట్ రోడ్డును పూర్తిగా మూసివేసారు. కొండచరియలు విరిగిపడటంతో ముందస్తుగా ఏపీలోని అల్లూరి జిల్లా అధికారులు వాహనాలను అనుమతించడం లేదు. అలాగే భద్రాచలం పట్టణంలో ముసురుతో కూడిన వర్షం కురుస్తుండటంతో పట్టణంలో వ్యాపార కార్యకలాపాలు మందగించాయి. పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు ఇళ్లకే పరిమితమయ్యారు. అలాగే డివిజన్ లోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో రైతులు వేసిన పత్తి, వరి పంటలపై తీవ్ర ప్రభావం పడింది. కాయపూసిన పత్తి వర్షాలకు నేలరాలుతోంది. అలాగే వరి పైరు కోత దశకు చేరుకుంటుండటంతో పలు గ్రామాల్లో పంటలు నేలకొరుగుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరింతగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా భద్రాచలంలోని విజయవాడ- జగదల్పూర్ జాతీయ రహదారిపై వర్షం కారణంగా బస్టాండు సమీపంలో రోడ్డుపై జారిపడిపోయింది. దీంతో వాహనంను ట్రాఫిక్ పోలీసులు పొక్లెయిన్ సహాయంతో పక్కకు తీసారు

# వరుసగా కురుస్తున్న వానలకు ఘనపూర్ చెరువు కట్ట గండి తెగిపోయే ప్రమాదం ఉంది

**ఘనపూర్ పెద్ద చెరువు కట్ట మరమ్మతులు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం**

**పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనాపూర్ రాఘవేందర్ గౌడ్**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వరుసగా కురుస్తున్న వానలకు ఘనపూర్ పెద్ద చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనాపూర్ రాఘవేందర్ గౌడ్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో ఘనపూర్ గ్రామం పెద్ద చెరువు కట్ట గండిపడి 25 రోజులు కావస్తున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని కట్ట మాత్రం రోజురోజుకి గండి పెద్దగాయి చెరువు కట్ట తెగిపోయే పరిస్థితి ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ బుధవారం సాయంత్రం చెరువు కట్ట దగ్గరికి వెళ్లి సందర్శించి మాట్లాడుతూ అధికారులు ఇప్పటికైనా స్పందించి చెరువు కట్ట మరమ్మతులు చేయబోతే పెద్ద ఎత్తున గ్రామస్తులతో రైతులతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గురువారం ఉదయం వరకు మరమ్మతులు చేయకపోతే కట్ట తెగిపోయే పరిస్థితి ఉంది, యాసంగి పంట రైతులు నష్టపోయే అవకాశం ఉన్నది చాపల సంఘం చేపల పెంపకం కూడా ముదిరాజ్ సంఘం నష్టపోయే అవకాశం ఉన్నదని, ఇరిగేషన్ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని వారు తెలిపారు.





## బీఆర్ఎస్‌లో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి గుర్తింపుమణికొండ మున్సిపాలిటీ నుంచి బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

**గండిపేట(క్రైం మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి నాయకుడు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ మాఈజ వార్డు సభ్యురాలు సముద్రాల వాణి, ముత్తారం గ్రామ మాజీ సర్పంచ్, అభ్యుదయ భావాలుగల సామాజిక సేవాపరుడు సముద్రాల రమేష్ బుధవారం మాజీ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావు పరిపాలన దక్షతకు ఆకర్షితులై కేటీఆర్‌ని ఆదర్శంగా తీసుకోని పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని పార్టీ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ తెలిపారు.

## వి.సి.సజ్జనార్‌ను కలిసిన తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐపీఎస్ అధికారి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్‌ను బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## అంగన్వాడీ టీచర్ పదవీ విరమణ కార్యక్రమం...!

**జగిత్యాల జిల్లా బ్యూరోక్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ రెండవ సెంటర్లో అనేక సంవత్సరాలనుండి టీచర్ గా సేవలు అందించిన పోడేటి సరోజ టీచర్ పదవీ కాలం బుధవారం తో ముగిసింది. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్ జానకి, స్థానిక అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఇతర సిబ్బంది సరోజ టీచర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సరోజ టీచర్ సేవలను కొనియాడారు.



## నవీన్ అన్న ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటి ఆదేశాల మేరకు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రాంమోహన్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల లో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవరంలోని షేక్ పేట్ 42 వ బూత్ లో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి గారితో స్థానిక కాంగ్రేస్ పార్టీ నాయకులతో కలిసి డోర్ టూ డోర్ ప్రచారం చేయడం జరిగింది. ప్రజలు నవీన్ అన్న మా మనిషి,తప్పకుండ నవీన్ అన్నని భారీ మెజారిటీతో జూబ్లీహిల్స్ లో గెలిపిస్తాము అని భరోసా ఇస్తున్నారు. ఈ కార్యక్రములో షేక్ పేట్ 42 వ బూత్ ఇంచార్జ్ చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆశోక్ కుమార్ పూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేందర్,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్,చౌడాపూర్ మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు రాము,యూవ నాయకులు మణికంఠ,బాలరాజ్ పాల్గొన్నారు.



# తెలంగాణ తాజా మాజీ సర్పంచుల పనితీరు దేశానికే ఆదర్శం

- గ్రామపంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకం
- తాజా మాజీ సర్పంచులకు ఎన్ఐఆర్డీ ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల అధికారుల ప్రశంసలు
- రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ్మ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** గ్రామపంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి.. పంచాయతీరాజ్ శాఖ, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో వికాస్ ఆడిటోరియంలో హర్యానా, మహారాష్ట్ర, జార?ండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన పంచాయతీరాజ్ సీనియర్ అధికారులతో బుధవారం ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ లో లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి వివరించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను, వినోదపు పన్ను, వారాంతపు సంత, వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చె వివిధ ఆదాయ వనరుల వివరాలు, పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 40 మంది అధికారులు మరియు కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడా చాలా ముఖ్యమని తెలిపినట్లు అన్నారు. అదేవిధంగా



గ్రామపంచాయతీల అభివృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి.. ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని తెలిపారు. తాజా మాజీ సర్పంచుల పనితీరును వివిధ రాష్ట్రాల అధికారులు ప్రశంశించినట్లు, తెలంగాణ గ్రామాలలో జరిగిన అభివృద్ధి దేశానికి రోల్ మాడల్ అని కితాబునిచ్చినట్లు తెలిపారు. నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా, అన్నా దొరై, అజిత్ కుమార్, ఆశాలత, ఉపేందర్, రాజేందర్, విద్యులత తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా- సిలివేరు సైదులు

- ప్రధాన కార్యదర్శిగా చిలువేరు బిక్షపతి

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 29(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల 10 గ్రామాల కమిటీల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో నూతన తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల అధ్యక్షున్ని మండల కేంద్రానికి చెందిన సిలివేరు సైదులు ను తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు ఏదుకొండల వెంకటేశం కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అంజయ్య, జిల్లా గౌరవ మరియు అధ్యక్షులు, అసోసియేట్ అధ్యక్షులు తాడూరు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సహాయ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల కమిటీలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అదేవిధంగా మండల గౌరవ అధ్యక్షులుగా చిలివేరూ బిక్షం (లారీ), ప్రధాన కార్యదర్శిగా చిలువేరు బిక్షపతి, కోశాధికారి కొత్తపల్లి యాదయ్య ఉపాధ్యక్షులుగా చిలువేరు యాదయ్య, నడికుడి నరసింహ, గుడిపల్లి శ్రీను, వృత్తి విభాగం మండల అధ్యక్షులు గా చిలువేరు లింగస్వామి కార్యదర్శి ముడిదొడ్డి మహేష్, సిలివేరు స్వామి లను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కుమ్మర సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ కుమ్మరి వాళ్లకు అందాల్సినటువంటి హక్కుల గురించి పోరాడుతానని మాకు అందాల్సినటువంటి



సంక్షేమ పథకాలని కుమ్మరులకు అందే విధంగా ప్రయత్నం చేస్తానని అదేవిధంగా మండలంలో వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు అంజయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు రాజు, అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్,కోశాధికారి ఆంజనేయులు ,అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేష్, వృతి విభాగ అధ్యక్షులు చెన్నగారి కృష్ణ,తెలంగాణ బిక్షం, వెంకటేష్,వెంకులు, నరసింహ, కృష్ణ,శంకర్,రాజు, ఆయా గ్రామాల కమిటీల అధ్యక్షులు,కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉంది, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు..ప్రజలు సాధ్యమైనంత వరకు ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఉండాలని కోరారు.. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం ఆయన సూచించారు.. మత్స్యకారులు చేపల వేటకు,పశు వులను ఏరులలోకి చెరువులోకి



తీసుకువెళ్ళొద్దన్నారు..ప్రజలు అవసరమయితే తప్ప ప్రయాణాలు చేయాలని,రాత్రి వేళల్లో వర్ష ప్రభావంతో వచ్చే వరద ఉధృతిని అంచనా వేసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు విద్యుత్ స్తంభాలకు,విద్యుత్ ఉపకరణాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు

# హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా జన్ని జంగయ్య



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన,వ్యవసాయ మార్కెట్ హమాలీ జన్ని జంగయ్యను నిన్న సీఐటీయూ జిల్లా ఆఫీస్ భువనగిరి సుందరయ్య భవన్ లో జరిగిన హమాలీ ఫెడరేషన్ జిల్లా మహాసభలో జిల్లా అధ్యక్షులుగా నన్ను ఎకగ్రీవంగా ఎనుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా హమాలీలు ఎదురుకుంటున్న సమస్యల పైపనిచేస్తానని, పరిష్కారం అయంతవరకు కృషి చేస్తానని అన్నారు.నన్ను జిల్లా అధ్యక్షులుగా ఎనుక్కునందుకు వివిధ రంగాల హమాలీలకు సీఐటీయూ జిల్లా నాయకత్వంకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## తప్పిపోయిన పాపను కుటుంబ సభ్యులకు అప్పగించిన పిట్లం పోలీసులు




**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం గ్రామం బుడగ జంగం కాలనీకి చెందిన సాధల వరలక్ష్మి తండ్రి బేతయ్య వయస్సు(3) కిరాణా షాప్ లో కొనుక్కోవడానికి బుధవారం ఇంటి నుండి బయటకు వచ్చి పిట్లం బస్టాండ్ ప్రాంతంలో తప్పిపోగ స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు చిన్నారిని పోలీస్ స్టేషన్ కు తరలించి తమ సంరక్షణలో ఉంచారు.కుటుంబ సభ్యులు పిట్లం పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ పాపనే తప్పిపోయిందని,తీసుకొచ్చిన పాప,మా పాపనే అని కుటుంబ సభ్యులు తెలపడంతో,పోలీసులు పాపను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.కుటుంబ సభ్యులు పిట్లం పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# వివాహానికి బియ్యం అందజేసిన

- మాజీ సర్పంచ్- పాండురంగ నాయక్
- పిటిఎన్ సేవా ట్రస్టు చైర్మన్ - తరుణ్ నాయక్



**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 29(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల వెంకంబావితండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంభం అయినా మెగావత్ సాయిరాం -లలిత దంపతుల కుమార్తె అయినటువంటి మెగావత్ సంజన - మహేష్ వివాహము గురువారం రోజున శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నారాయణపురం లో జరిగే వివాహానికి వెంకంబావి తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పానుగోతు పాండురంగ నాయక్ -శోభ దంపతులు పిటిఎన్ సేవా ట్రస్టు చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్, పానుగోతు ఆకాష్ రాజ్ వారి వివాహానికి ఒక క్వింటాల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపురం మాజీ సర్పంచ్ మన్నే చిత్రసేనారెడ్డి ,సురేష్ ,దాస్య ,సాయిరాం ,లలిత ,రాజేష్ ,లక్ష్మణ్ ,నాగరాజు, జగన్మోహన్ , వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులు

- విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ దాడి దుర్మార్గపుచర్య
- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం
- దళితులు, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ
- విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )అక్టోబర్ 29:** భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయన్నారు. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగిందని ఆరోపించారు. ఆ సంఘటన దేశం, ప్రపంచంలోనే ప్రజలు నివ్వెరపోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారు. కేసులు పెట్టలేదు. న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదు. మానవ హక్కుల కమిషన్ స్పందించలేదు. అంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్ధించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించినట్లే చట్టాలకు విలువైనట్లే కదా అని భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరన్నారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించాడని ఐదుగురు జడ్జిల బృందం అర్ధగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రివాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రివాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని, దళితులు ఏ స్థాయికి ఎదిగినా కూడా అవమానాలు దాడులు హత్యలు జరుగుతున్నాయన్నారు. వారికి న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు, మానవ హక్కుల కమిషన్, రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ.. మా విశ్వాసాల పరంగా దాడి చేశాం.. దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు దేశంలో గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని మాత్రం అందరూ గౌరవించాల్సిందేనని స్పష్టంచేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ.. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని, కుల, మత, రాజకీయాలతీతంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు చిలక నాగరాజు, గొల్లమందల ముత్తారావు, తోళ్ళ సురేష్, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కనకం జనార్ధన్, చింతిరాల నాగభూషణం, కొలికపోగు ప్రభు, సూరేపల్లి నాగేశ్వరరావు, తోళ్ళ వెంకన్న, పొట్టపింజర బాలస్వామి, పార్వపు ఇనుక, పగిడిపల్లి రవీందర్, మాదాసు వెంకన్న, లంజపల్లి భద్రం, పడిశాల నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మయ్య, చిర్రా ఉపేందర్, స్వామి, చాగంటి నరసింహారావు, రాజు, నాగేశ్వర్రావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యకాంతం స్మారక అవార్డు గ్రహీత గా గాలిపెల్లి కుమార్

- సూర్యకాంతం శత జయంతి సందర్భంగా సేవకు దక్కిన పురస్కారం.




**కరీంనగర్, అక్టోబర్ 29(క్రైమ్ మిర్రర్):** సమాజమే దేవాలయంగా భావించి సేవే మార్గంగా.. ప్రేమే లక్ష్యం గా సామాజిక విలువలతో తనవంతు సేవను అందిస్తూ.. ఎప్పటికప్పుడు అందరి ప్రశంసలను సొంతం చేసుకున్న ప్రముఖ సామాజిక కార్యకర్త, మథర్ థెరిస్సా జాతీయ అవార్డు గ్రహీత మరోసారి ప్రతిష్టాత్మకమైన అవార్డు ను అందుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఎన్నో పాత్రలతో మెప్పించి, విశిష్ట నటిమణి గా తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ప్రముఖ నటి స్వర్గీయ సూర్యకాంతం శత జయంతి సందర్భంగా సూర్యకాంతం శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో కళా రంగంలో సామాజిక సేవ విభాగంలో విశిష్టమైన సేవలను అందించిన వారిని గుర్తించి సూర్యకాంతం స్మారక పురస్కారాన్ని అందివ్వడం. ఈ తరుణంలో కరీంనగర్ జిల్లా కేంద్రం బొమ్మకల్ డివిజన్ కి చెందిన గాలి పెల్లి కుమార్ అందించిన సామాజిక సేవలను గుర్తించి సూర్యకాంతం స్మారక అవార్డును హాస్య బ్రహ్మ బ్రహ్మనందం, సీనియర్ నటులు, జయభేరి సంస్థ ల అధినేత మురళీ మోహన్ చేతుల మీదుగా బహుకరించి సత్కారించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్య బ్రహ్మ బ్రాహ్మనందం గాలిపెల్లి కుమార్ సేవ కార్యక్రమాల వివరాలను తెలుసుకుని ప్రశంసలు అందించి అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సినీ ప్రముఖులు, సినీ పాత్రికేయ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు. - గాలిపెల్లి కుమార్ మథర్ థెరిస్సా జాతీయ అవార్డు గ్రహీత

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా కొండ అశోక్ ఎన్నిక

**భువనగిరి, అక్టోబర్ 29(క్రైమ్ మిర్రర్):** కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో నిన్న జరగగా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొండ అశోక్ ను జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన పాండాల మైసయ్య , మచ్చ భాస్కర్ , రాంపల్లి సోములు , మట్ట బాలరాజు, రంగ కొండల్ , గడ్డమీది సోములు లను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక చేశారని కొండా అశోక్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కొండ అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కుతున్నారని చెట్లను ఎక్కేటప్పుడు ప్రమాదం జరిగి అనేక కుటుంబాలు తమ ఇంటి పెద్దదిక్కునే కోల్పోతున్నారని దీనితో ఆ కుటుంబమే ఆగమైపోతుందిన ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు.




ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు అందరికీ అందించాలని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచి ఇవ్వాలని, నీరా, తాటి, ఈత ఉత్పత్తులకు నిధులు కేటాయించి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని, నందనం గ్రామంలో నిర్మించిన నీరా ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించాలని, గ్రామాలలో ప్రభుత్వ భూములలో తాటి, ఈత చెట్లను నాటి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం రానున్న కాలంలో సంఘము ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.

## వర్షాలు పడుతున్న కారణంగా జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి :దబ్బటి శేఖర్



**చౌటుప్పల్, అక్టోబర్ 29(క్రైమ్ మిర్రర్):** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న సందర్భంగా కరెంటు స్తంభాలకు , పాత గోడలకు దూరంగా ఉండాలని రైతులు వరి ధాన్యాన్ని మార్కెట్ లలో ఆరబెట్టిన వడ్లను టార్పిలిన్ కప్పాలని ప్రజలు బయటకు వచ్చినప్పుడు వాహనాలను జాగ్రత్తగా నడపాలని చెరువులు, కుంటలకు దూరంగా ఉండాలని జిల్లా ప్రజలందరికీ పత్రిక ప్రకటనలో తెలియజేస్తున్నాను.

## పాలేరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి కార్యాలయంలో యూనియన్ అధ్యక్షుడు యాకుబ్ షావలి (పాషా ) ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ చైర్మన వెన్నపూసల సీతారాములు నెల్లూరు భద్రయ్య కొడాలి గోవింద్ నేలకొండపల్లి మాజీ సర్పంచ్ లు రాయపూడి నవీన్ వంగవీటి నాగేశ్వరావు మామిడి వెంకన్న మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్ షేక్ సుభాన్ సొందు రసూల్ షాకీర్ ఉపాధ్యక్షులు బానోతు రమేష్ కార్యదర్శి చంద కోటి రెడ్డి సహకార దర్శి బానోతు ఉపేందర్ కోశాధికారి కారంగుల రమేష్ సలహాదారులు దాచేపల్లి పుల్లయ్య నిమ్మలగుట్ట అంజయ్య ఈసీ మెంబర్స్ కార్యవర్గ సభ్యులు ఎల్లయ్య షేక్ సైదులు కారంగుల పవన్ షేక్ షఫీ బానోతు శీను లారీ ఓనర్స్ పాల్గొన్నారు.





## కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. కొనిజర్ల మండలం అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోవడంతో స్థానిక పోలీసులను %చీణ=ఖీ% బృందలను అప్రమత్తం చేశారు. జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగాప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## భారీ వర్షంతో చెట్టు కూలి వ్యక్తి మృతి



**మద్దిరాల క్రైమ్ మిర్రర్:** మద్దిరాల మండలం చందుపట్ల గ్రామ పరిధి లొ మొంత తుఫాన్ కారణంగా భారీ వర్షానికి చెట్టు కూలి వ్యక్తి మృతి చెందినాడు. వివరాల్లోకి వెళితే కోట లక్ష్మీనారాయణ (55) తానంచర్లలో నివసిస్తూ మెడికల్ షాప్ నిర్వహిస్తున్నాడు. ఆయన సొంత గ్రామమైన మద్దిరాల లో వ్యవసాయ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై తానంచర్ల నుండి మద్దిరాలకు వెళుతుండగా చందుపట్ల శివారులలో రోడ్డు వెంబడి ఉన్న చెట్టు కూలి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్టు బంధువులు తెలిపినారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని మద్దిరాల గ్రామస్తులు కోరినారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు మద్దిరాల ఎస్సై వీరన్న తెలిపారు.

## బీసీ హాస్టల్ లో తనిఖీలు

ఇంచార్జీ ఎమ్మార్వో, ఎంపీడీవో

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఉరుమడ్ల బి సి హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన చిట్యాల ఎంపీడీ వో,మరియు ఇంచార్జీ ఎమ్మార్వో చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహన్ని చిట్యాల ఎంపీడీవో విజయలక్ష్మి మరియు ఇంచార్జీ ఎమ్మార్వో బి.విజయ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరు మరియు వారికి అందిస్తున్న ఆహర పదార్థాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల విద్యా, ఆరోగ్య పరిస్థితులను, వసతి గృహ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం అందిస్తున్న అనేక వసతులను సద్వినియోగం చేసుకోని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు .ఈ కార్యక్రమమం లో ఆర్ ఐ షరీఫ్, హాస్టల్ వార్డన్ కె.ప్రసాద్, ట్యూటర్స్ పట్ల జనార్ధన్, మేడబోయున శ్రీను, బోయ స్వామి మరియు వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు- డాక్టర్ చినుకని శివప్రసాద్



**చౌటుప్పల్, అక్టోబర్ 29(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర వ్యాప్తంగా మొంథ తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ సూచించారూ.కాచి చలార్చిన నీరు తాగాలి, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలి, అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళవద్దని,రైతులు బావి దగ్గర విద్యుత్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వృద్ధులు బయటకి వెళ్ళవద్దని,నీరు నిల్వఉండకుండా చూసుకోని అంటూవ్యాధులు ప్రబల కుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంటూవ్యాధులు ప్రబల కుండా నివారణ ఔషదాలు పంపిణీ చేసి, రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలను కాపాడుతామని పేర్కొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసా..

**కేశంపేట ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని తొమ్మిది రైతుల గ్రామానికి చెందిన మల్తుంకర్ ఈశ్వరి బాయ్ ఇసుబాబు ల కూతురు లక్ష్మీబాయి వివాహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 11 వేల విలువైన నిత్యవసర సరుకులు లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ఆడపడుచుల పెళ్లిళ్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని గత కొన్ని రోజులుగా నుండి పార్టీ తరఫున పలు పేదింటి వివాహాలకు తమ వంతు సహాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమయ్య, శేఖర్, చంద్రయ్య, వెంకటేష్, శ్రీనివాసరెడ్డి, నిరంజన్, శేఖర్, నర్సింలు, శివయ్య, మల్లయ్య,మల్లయ్య, శేఖర్, రాజు, బాలకృష్ణ, చెన్నయ్య, మల్లేష్, యాదగిరి, సత్యనారాయణ లు పాల్గొన్నారు.



# తెలంగాణ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీ ఎంపిక

క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి మండల కేంద్రంలో బుధవారం నాడు సి ఐ టి యు కార్యాలయంలో తెలంగాణ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) నాంపల్లి మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య, ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా పిల్లి మోహన్, ప్రధాన కార్యదర్శిగా గొల్లూరి వెంకటేష్ ఉపాధ్యక్షులుగా వట్టి కోటి వెంకటయ్య, గడ్డం ఎల్లేష్ పగిళ్ల నాగార్జున, సహాయ కార్యదర్శిగా వట్టికోటి కిరణ్, జబ్బు శంకర్, దోటి వెంకన్న, కోశాధికారిగా పంగ వెంకటయ్య ను మరో ఎనిమిది మందితో కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు



పిల్లి మోహన్ మండల అధ్యక్షుడు

గొల్లూరి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి

అధ్యక్షులుగా ఎన్నికైన వారు యూనియన్ సమస్యల పరిష్కారానికై అందరికీ అందుబాటులో ఉంటామని వారు అన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపుకోసం అందరం కష్టపడి పని చేద్దాం

## మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్

గండిపేట(క్రైం మిర్రర్): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సంఘాలతో, కాలనీ ప్రముఖులతో సమావేశమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపుకి కృషి చేయాలని అలాగే ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న శ్మశానవాటిక, కమ్యూనిటీహాల్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఈ విషయమై అభ్యర్థితో మాట్లాడి తగిన పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ ప్రెసిడెంట్ జితేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, షేక్‌పేట్ డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకులు బాలు, ఆదిత్య, లడ్డూ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన హిమాయత్‌సాగర్ సర్వీస్ రోడ్డు

గండిపేట(క్రైం మిర్రర్): కురుస్తున్న భారీ వర్షాలకు హిమాయత్‌సాగర్ చెరువు నిండుకుండలా మారింది. ఎగువ ప్రాంతాల్లోని వరద నీటి కారణంగా జలమండలి అధికారులు సాగర్ గేట్లను ఎత్తి నీటిని ఈసీలోకి పంపిస్తున్నారు. వరద ప్రవాహం అధికంగా ఉండడంతో హిమాయత్‌సాగర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు ఎగ్జిట్ 17 వద్ద ఉన్న సర్వీస్ రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు ఈదారి గూండా రాకపోకలను నిలిపి వేశారు. భారీ క్రేన్‌లను ఏర్పాటు చేసి వాహనాలను మళ్లిస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని వాహనాదారులకు సూచిస్తున్నారు. వరద గేట్లను ఎత్తిన ప్రతిసారి వరద ప్రవాహం కారణంగా ఈ రోడ్డు కొట్టుకుపోతున్నట్లు వాహనాదారులు వెల్లడిస్తున్నారు. ఈ రోడ్డును కాస్తా పెంచి వరద ప్రవాహాన్నికిందనుంచి వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# లాంకో హిల్స్ హనుమాన్ దేవాలయం వద్ద అయ్యప్ప స్వాములకు నూతన సన్నిధానం ఏర్పాటు



గండిపేట(క్రైం మిర్రర్): దైవభక్తితో మనశాంతి లభిస్తుందని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి సూచించారు. లాంకో హిల్స్ హనుమాన్ దేవాలయం వద్ద అయ్యప్ప స్వాములకు నూతన సన్నిధానాన్ని నిర్వహించారు. ఆదిత్య బిల్డర్స్ కోటిరెడ్డి నిర్మించిన ఈ అయ్యప్ప స్వాములకు సన్నిధాన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాములకు ఈ భవనాన్ని నిర్మించి ఇచ్చినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్‌గౌడ్, బి.రవికాంత్‌రెడ్డి, వి.అరవింద్, ఎస్.వెంకట్రావు, కె.సురేందర్‌రెడ్డి, ఎం.రాఘవరెడ్డి, బి.రామిరెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి, కృష్ణ, కె.మధుసూధన్‌రెడ్డి, భరత్, శ్రీశైలం, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కె.మహేందర్‌రెడ్డి, ధరణి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# మహిళపై దాడి చేసిన వారికి శిక్ష ఖరారు

క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 2019 సంవత్సరంలో నమోదైన కేసులో, సర్నాపురం గ్రామానికి చెందిన కవాటి మహేశ్, కవాటి నరేశ్,కవాటి శివ,ఎనుగుల ఉప్పలయ్య,జక్కుల రామకృష్ణ,కవాటి సుదర్శన్ అనే ఆరుగురు నిందితులు మహిళపై దాడి చేసి, గాయపరిచిన సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నం198/2019,%ఖ/o 143,147,324,354 బీ/ష%149 ఐ పి సి కింద నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు అధికారి పి శివనాగ ప్రసాద్,ప్రస్తుతం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నాగోల్ పోలీస్ స్టేషన్ ఆధారాలను సేకరించి, సాక్ష్యాలతో కోర్టులో చార్జ్‌షీట్,సమర్పించారు. బుధవారం(29.10.2025) విచారణ పూర్తయి,యస్ శిరీష, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు,రామన్నపేట నిందితులందరినీ దోషులుగా నిర్ధారించి, ప్రతి ఒక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది.ఈ కేసు విచారణలో ఏ పి పి వెంకట అవినాష్ సమర్థంగా వాదించారు.కేసు విజయవంతంగా పూర్తికావడంలో సహకరించిన సి డి ఓ ఏ రామాచారి,పి సి 3060 వలిగొండ పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# రోడ్లు, కాలువ మరమ్మత్తు చేసి కొర్లకుంటకు నీళ్లు మళ్లించాలి

## ఎంపీడీవో కు వినతిపత్రం అందజేసిన-గుజ్జ గ్రామస్తులు

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 29(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల గుజ్జ గ్రామంలోని రోడ్లు పూర్తిగా అద్వానమైన పరిస్థితిలో ఉన్నందున నారాయణపురం ఎంపీడీవో ప్రమోద్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ రోడ్ల నిర్మాణం పై అధికారులకు, ప్రతినిధులకు చేరవేసేలా తగిన చర్యలు తీసుకుంటారని కోరడం జరిగింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు నారాయణపురం జానకమ్మ చెరువు తంగడపల్లి చెరువు నిండి సర్వేల్ చెరువులు కూడా నిండి గుజ్జ గ్రామ వాగు బుధవారం ఉదయం నుండి వాగు ప్రవహిస్తుంది. ఈ నీరు మన వాగు వెంట వృధాగా పై ఊర్లకు పోవడం జరుగుతుంది. జానకమ్మ చెరువు, తంగడిపల్లి చెరువు నిండి సర్వేలు చెరువులకు వస్తున్నాయో అలాగే మన చెరువులు నిండి మన ఊరికి వచ్చే నీరు కూడా ఆ నీటి ద్వారా మన చెరువులు నింపుకుంటే బాగుంటుంది. వాగు పొలిమేరలో నుండి మాల బుడమయ్య చేను నుండి నరి నరసింహా చేను వద్ద నుండి కాలువ మీదుగా కొర్లకుంటకు నీళ్లు వెళ్ళే విధంగా కాలువ ఉన్నది , కానీ అధికారులు చొరవ తీసుకొని కాలువ మరమ్మత్తులు చేపట్టి ఈ నీటిని కొర్లకుంటకు మళ్ళించే విధంగా మనమందరం ప్రయత్నం చేస్తే మన గుజ్జ గ్రామంలోని రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. భూగర్భ జలాలు పెరిగి ఊరికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మంచినీరు సరఫరా చేయని బిల్లులకు మినహాయింపు ఇవ్వాలని జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డికి వినతి

**గండిపేట(క్రైం మిర్రర్):** మంచినీటి సరఫరా లేకున్నా బిల్లులు వేసిన వాటిని పూర్తిగా రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరీష్‌గౌడ్ సూచించారు. ఈ మేరకు జలమండలి జీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగిగూడ, గంధంగూడ కాలనీ వాసులకు గత మూడు సంవత్సరాలుగా మంచినీటి సరఫరా జరగలేదు. కేవలం పైపులైన్లు వేసి వదిలేయడం జరిగిందన్నారు. ఇటీవలే ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చొరవతో నూతనంగా నిర్మించిన రిజర్వాయర్లను పరీక్షలు జరిపి నీటి సరఫరా మొదలు చేయడం మొదలు పెట్టడం జరిగిందన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి మంచినీటి సరఫరా చేయకుండా బిల్లులు రాయడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఇంటికి దాదాపు పది వేల పైననే బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దాదాపు ఇటువంటి గృహాలు వందల్లో ఉండడం గమనార్హం అన్నారు. మంచినీటి సరఫరా జరగని బిల్లులను మినహాయిస్తే అనేక మందికి మేలు జరుగుతుందన్నారు. ఇదే



విషయాన్ని జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారన్నారు. ఈ సమస్యను జలమండలి ఎండి దృష్టికి తీసుకువెళ్లి, మంచినీరు పొందని పెండింగ్ బిల్లుల నుంచి మినహాయింపు వచ్చే విధంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు రవిచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణతో కూడిన బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి : ఏంహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి రాంబాబు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఏబిసిడి వర్గీకరణతో కూడిన 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని మంగలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం బాలాపూర్ మండలం బడంగ్ పేట్ లో రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి మీటింగ్ లో డిక్లరేషన్ చేయడమే కాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీసీ రిజర్వేషన్లు 42 శాతం ఏబిసిడి ఉప వర్గీకరణతో అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ కులాలు దాదాపు 130వరకు ఉండగా ఇప్పటి వరకు వందకు పైగా కులాలు కనీసం వార్డు మెంబర్ కూడా కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏబిసిడి వర్గీకరణతో కూడిన బిసి రిజర్వేషన్లు అమలు చేసినప్పుడే అన్ని వర్గాలకు సముచిత న్యాయం లభిస్తుందని, లేనిచో వందకు పైగా కలిగిన ఏం బీసీలు, సంచార జాతులు, అర్ధ సంచార జాతుల కులాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రాజ్యాంగం అందరికి సమాన హక్కులు, సమాన అవకాశాలు, అందరికి సమానత్వం కల్పించాలని స్పష్టంగా సూచిస్తున్న, పాలకులు మాత్రం



పెడచెవిన పెడుతున్నారని మండిపడ్డారు. దేశానికి స్వతంత్రం వచ్చి దాదాపు 78 ఏళ్లు కావస్తున్న, ఇప్పటికి మెజార్టీ ప్రజలు రాజ్యాంగ ఫలాలను అందుకోలేకపోయారన్నారు. అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు లేని అడ్డంకులు, బీసీ రిజర్వేషన్లకు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. ఏ రిజర్వేషన్లు అమలు చేయాలన్న రాజ్యాంగ మౌలిక సూత్రాల ప్రకారం ఖచ్చితమైన జనాభా లెక్కలతో పాటు వారి వెనుకబాటు తనాని స్పష్టంగా చూయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ఇవేమీ లేకుండానే దొడ్డిదారిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకురావడం జరిగిందని మండిపడ్డారు. నిజమైన పేదలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని ఎవరు అడ్డుకోవడం లేదు. అదే విధంగా బీసీ రిజర్వేషన్లు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పాలకులు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వర్గీకరణతో కూడిన బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేయాలని రాంబాబు కోరారు. బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న పార్టీలకు, నాయకులకు బిసిలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

# అక్రమాలకు పాల్పడిన రొంపికుంట పంచాయతీ కార్యదర్శి విధుల నుంచి తొలగింపు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలకు తావు లేదు – కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామ జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతిని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసినందుకు విధుల నుంచి తొలగించారు. ప్రభుత్వ పథకాల అమలులో అవినీతి సహించబోదని, మరెవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తి 03 రోజుల జైలు శిక్ష

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్:** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ &. రాజేశ్వరరావు గారి ఆధ్వర్యంలో డ్రంక్ & డ్రైవ్ లో దొరికిన నలుగురిని, సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ గారి ముందు హాజరుపరుచగా 3 గురికి 6,000/- రూపాయల జరిమానా విధించారు. మెకానిక్ గా పని చేస్తున్న వ్యక్తి రెండవసారి పట్టుబడగా 03 రోజుల జైలు శిక్ష విధించారు. కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది. &. రాజేశ్వరరావు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామగుండం





# డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎం.వి. చారి సేవా ఫౌండేషన్

**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 29(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో ఎం.వి. చారి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, ఫౌండేషన్ తరపున డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి కి సన్మాన పత్రం అందజేసి, ఆయన ప్రజాసేవా దృక్పథం, నాయకత్వ నైపుణ్యానికి అభినందనలు తెలిపారు. ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ "తెలంగాణ పోలీసు వ్యవస్థలో సాంకేతికత, పారదర్శకత, ప్రజా సేవాభావం పెంపొందించడంలో శివధర్ రెడ్డి మరింత ప్రగతి సాధిస్తారని విశ్వసిస్తున్నాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్యార కృష్ణ, రాజుల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ విజయవంతం చేద్దాం

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని నిరసిస్తూ హలో దళిత ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్ర శ్రీను బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిజెఐ దళిత న్యాయమూర్తి అయినందుకే అతనిపై దాడికి పాల్పడ్డారన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలనే ఉద్దేశంతో హైదరాబాదులో నవంబర్ 1న హలో దళిత,చలో హైదరాబాద్ అనే దళితులు ఆత్మ గౌరవ ప్రదర్శన నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి మండల దళిత సోదరులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిర్ర రమేష్, దశరథ, కిష్టయ్య, రామచంద్ర, జంగయ్య, గోపాలు, యాదగిరి, చింటూ నాయకులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** పేద ప్రజల కోసం ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తూ అండగా ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఫరూక్ నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలానికి సంబంధించిన 21 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనునిత్యం పేద ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాడన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా నిలబడుతుందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలతో వారిని ఆదుకుంటుందని తెలిపారు. అదేవిధంగా కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు అరుపుల దేవకమ్మకు గ్రామ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ కేశంపేట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం,మాజీ జెడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్,భాస్కర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు అనుమగళ్ళ రమేష్,ఇబ్రహీం, కృష్ణయ్య యాదవ్, ఎండి.అమేర్, తుమ్మల గోపాల్, మల్లేష్ యాదవ్, ముత్యాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీకి తప్పిన వరద ముప్పు

**ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాలతో వరద నీటి మళ్లింపు...**



**చౌటుప్పల్.అక్టోబర్ 29.(క్రైమ్ మిర్రర్):** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి, లోతట్టు ప్రాంతాలు జలమయమవుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ గుట్టల నుండి భారీగా వరద నీరు వస్తోంది. ఆ వరద లక్కారం చెరువుకు చేరుకొని అక్కడినుండి చౌటుప్పల్ పట్టణంలో ఉన్న ఊర చెరువుకు ఈ వరద తాకిడి మొదలైంది. ఊర చెరువుకి వరద పోటెత్తినట్లయితే గతంలో లాగా మున్సిపాలిటీ సగం వరకు కాలనీలో నీటమునిగే ప్రమాదం పొంచి ఉంది. చౌటుప్పల్ ప్రాంతవాసులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వరద నీటిని మళ్ళించాలని ఓవైపు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూనే తన వ్యక్తిగత సిబ్బందికి ఆదేశాలు జారి చేశారు. బుధవారం లక్కారం వద్ద వచ్చే వరద నీటిని మళ్లించడానికి వీలుగా ఉన్న కాలువను యంత్రాలతో క్లియర్ చేయించి వరద నీటిని చిన్న మూసి నది వైపు మళ్లించారు. ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది వరద నీటి ప్రభావం ఊర చెరువుపై పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో మున్సిపాలిటీలోని కాలనీలు వరద ప్రభావానికి చిక్కుకోకుండా చెక్ పెట్టినట్లయింది. చౌటుప్పల్ మున్సిపాలిటీని వరద బారిన పడకుండా ఉండేలా ఎమ్మెల్యే ముందస్తుగా చేపట్టిన చర్యలకు మున్సిపాలిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## క్రీడల్లో రాణించి బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన సభ

**గండిపేట(క్రైం మిర్రర్):** 

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు సమయాన్ని కేటాయిస్తు రాణించాలని డీఈవో సుశీలరావు, ఎంఈవో శంకర్‌నాయక్‌లు పేర్కొన్నారు. శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయి క్రీడల్లో ఐదు బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా జాతీయ క్రీడాకారుల అభినందన సభను బుధవారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరు రాష్ట్రస్థాయి క్రీడాకారులు చేతన్, సబన్నలను అభినందించారు. జోనల్ స్థాయిలో ఏడు రాజేంద్రనగర్ మండల స్థాయిలో ఏడు బహుమతులు సాధించారన్నారు. జిల్లాస్థాయిలో రాజేంద్రనగర్ జోన్‌కు మూడు బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌నాయక సుదర్శన్, జనార్ధన్‌చారి, వెంకటయ్య జోనల్ ఇన్‌చార్జీ కె.గాంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు



**గండిపేట(క్రైం మిర్రర్):** రంగారెడ్డి జిల్లా అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో సుశీంద్రరావు పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీనునాయక్, విజిలెన్స్ అధికారులు శిఖగోయల్, శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.వెంకన్న, వెంకట్‌రెడ్డి, ఎంఆర్‌వో రామకృష్ణ, ఎంపీడీవో అరుణ, ఏ.దేవిక, పీడీ గాంగ్యానాయక్‌లు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు రూపాదేవి, మొగులయ్య, సుధాకర్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, వెంకటయ్య, నర్సింహ్మాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి జనం బాటతో కవిత ఘన విజయం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ జాగృతి జనం బాటలో కవిత ముంపు గ్రామాల్లో ప్రజల పరిస్థితిని తెలుసుకుంటూ, నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని, ముంపు గ్రామాల్లో పునరావాస పథకాలను అమలు చేయాలని డిమాండ్ తోనే దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో రాష్ట్రంలోని ప్రాజెక్టు పనులపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారని రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రెస్ మీట్‌లు, సోషల్ మీడియా విమర్శలతోనే సరిపెట్టుకున్నాయి తప్ప, ప్రజల మధ్యకు వెళ్లి వారి బాధలను తెలుసుకున్న సందర్భాలు చాలా తక్కువ. కానీ, కవితక్క నీళ్లు, నియామకాలు, నిధులు, అమరవీరులు, సామాజిక తెలంగాణ అంశాలపై ప్రజల్లోకి వెళ్లి మాట్లాడడంతో ప్రతిపక్ష పార్టీలు కలవరపడుతున్నాయని పాండురంగా రెడ్డి అన్నారు.

# వర్షంతో అంతా పరేషాన్

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో అంతా పరేషాన్ అవుతున్నారు. ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో ప్రజాజీవనం స్తంభించింది. ప్రజలు బయటికి రాకపోవడంతో ఎక్కడి వ్యాపారం అక్కడే ఆగిపోయిందని వ్యాపారులు వాపోయారు. పత్తి రైతులు లబోదిబో అంటున్నారు. వరి తడవడంతో రైతుల్లో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల చేనేత కార్మికుల మగ్గం గుంతల్లోకి ఊట నీరు చేరడంతో కార్మికులు ఇబ్బంది పడ్డారు. అసలే పనులు అంతంత మాత్రమంగా ఉంటే తుఫాన్ మరింత నష్టాన్ని మిగిల్చిందని బాధిత చేనేత కార్మికులు ఆందోళన చెందుతున్నారు. చండూరు వాగు ఉప్పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండలంలో వాగులు వంకలు పొంగిపొర్లాయి. చమలపల్లి వద్ద శేషిలేటి వాగు ఉధృతంగా ప్రవహించింది. పలు చెరువుల్లోకి వరద నీరు చేరింది.

